www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 25 మార్చి 2025

5

తూర్పుగోదావరి



స్టేట్ హెల్త్ డైరెక్టర్ నర్సరీల సందర్శన

ప్రజాశక్తి- కడియం

హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ కె.పద్మావతి సోమవారం కడియపులంక శివాంజనేయ నర్సరీని, అలాగే పల్ల వెంకన్న నర్సరీని సందర్శించారు. నర్సరీ అధినేత మల్లు పోలరాజు ఆమెకు మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం పనిఒత్తిడిలో ఉంటున్న తమ లాంటి వారికి నర్సరీలు ఉపశమనం ఇస్తాయన్నారు. నర్సరీలను అభివృద్ధి చేస్తున్న నర్సరీ రైతులు అభినదనీయులన్నారు. ఆమె వెంట వివిధ వైద్యాధికారులు డాక్టర్ కె.శ్రీవల్లి, డాక్టర్ పి.నిషాంత్, సెంట్రల్ జైలు వైద్యాధికారి డాక్టర్ పి.కోమల, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ జిల్లా కార్యదర్శి సిహెచ్‌ఎస్.విల్సన్‌పాల్, కెఎన్.మూర్తి తదితరులున్నారు.



కౌలు రైతులను ఆదుకుంటారా..?


- వరి కోతలకు సమాయత్తం
- అడ్డుగోడలుగా మారిన నిబంధనలు
- ధాన్యం విక్రయానికి ఏటా తప్పని ఇబ్బంది

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో ధాన్యం అమ్ముకునేందుకు ఈ ఏడాదీ కౌలు రైతులకు ఇబ్బందులు తప్పేలా లేవు. ప్రభుత్వ నిబంధనలు వారికి అడ్డుగోడలుగా నిలుస్తున్నాయి. ప్రతి ఏటా ధాన్యం అమ్ముకునేందుకు నెలల తరబడి వేచి చూస్తున్న వారు కొందరైతే, కొనేవారి కోసం ఎదురు చూసేవారు ఇంకొందరు ఉన్నారు. ప్రభుత్వం నుంచి నయా పైసా ప్రయోజనం పొందకుండా కౌలు రైతులు పంటలు సాగు చేస్తున్నారు. జిల్లాలో కౌలు రైతులు 3.50 లక్షల మంది ఉన్నారు. అధికారిక గణాంకాల ప్రకారం జిల్లాలో 5.50 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగు జరిగింది. సాగు విస్తీర్ణంలో 80 శాతానికి పైగా కౌలు రైతులు సాగు చేస్తున్నారు. రెండు పంటలకు గాను 20 నుంచి 30 బస్తాల చొప్పున కౌలు చెల్లిస్తూ, మిగిలిన పంట అమ్ముకుని జీవనోపాధి పొందుతున్నారు. ఎకర సాగుకు అక్షరాల రూ.45వేల వరకూ పెట్టుబడికి ఖర్చు చేస్తున్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేయడంలో సబ్సిడీ, లోన్ అందించడంలో మొదలై చివరికి పంట అమ్ముకునే వరకు ఇబ్బందులు పరిపాటిగా మారాయి.

దళారులను ఆశ్రయించక తప్పదు

పంట దిగుబడులు అమ్ముకునేందుకు కౌలు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ధాన్యం విక్రయించేందుకు కౌలు రైతు గుర్తింపు కార్డులతో పాటు, ఆ భూమి ఆన్లైన్ చేయాల్సి ఉంటుంది. తాజాగా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వెసులు బాటు కల్పిస్తామని ఇచ్చిన హామీల ఆచరణలో అమలుకు నోచుకోలేదు. జిల్లాలో 3.50 లక్షల మంది కౌలు రైతులు ఉండగా 1.11 లక్షల మందికి మాత్రమే గుర్తింపు కార్డులు అందజేసింది. భూ యజమాని అంగీకార పత్రాలు లేకపోవడంతో అత్యధిక మంది గుర్తింపు కార్డులు అర్హత కోల్పోతున్నారు. జిల్లాలో 2.39 లక్షల మంది కౌలు రైతులు పండించిన పంటను దళారులకు విక్రయించక తప్పేలా లేదు. గత పంటలో ప్రభుత్వ మద్దతు ధరకు 30 శాతం నుంచి 40 శాతం తక్కువకు అమ్ముకోవాల్సి వచ్చింది. కోతల సమయంలో వర్షాలు కురవడంతో మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కౌలు రైతు గుర్తింపు కార్డులు ఉన్న రైతులు మరో విధంగా నష్టపోయారు. ఎకరా పంటకు 25 బస్తాల దిగుబడి వచ్చింది. అయితే ఎకరాకు 20 బస్తాలకే పరిమితం కావటంతో అదనపు పంట ఇంటికే పరిమితంఅయింది.గత అనుభవాల దృష్ట్యా ఈ ఏడాది పంటను పూర్తిగా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.



అడ్డుగోడలుగా ప్రభుత్వ నిబంధనలు

ఈ క్రాప్‌లో నమోదైతే అన్ని ప్రయోజనాలను కౌలుదారులకు వర్తింపజేస్తామని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. కాని క్షేత్రస్థాయిలో అమల్లోకి వచ్చేసరికి అన్నింటికీ సిసిఆర్‌సి కార్డునే ప్రామాణికంగా యంత్రాంగం తీసుకుంటోంది. మరో వైపు తేమ శాతం సమస్య తలెత్తుతోంది. జిల్లాలో రైతులకు ధాన్యం ఆరబెట్టుకునేందుకు ఎటువంటి సౌకర్యాలు లేవు. దీంతో కళ్లాల్లోనూ, రోడ్లపైనా ఆరబెట్టుకోవల్సి వస్తుంది. కొన్ని సార్లు తేమ శాతాన్ని సాకుగా చూపించి ధాన్యం కొనుగోలు ఆలస్యం చేస్తున్నారు. ధాన్యం కోసిన అనంతరం నిల్వ చేసుకునే సౌకర్యాలు లేక దళారులను ఆశ్రయించక తప్పటంలేదు. ఆదే విధంగా సాంకేతిక సమస్యలు, గన్నీ బ్యాగుల కొరత వంటి సమస్యలు గతేడాది ఇబ్బందులు తప్పలేదు. గత అనుభవాల దృష్ట్యా ప్రభుత్వ యంత్రాంగం కొనుగోలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రైతులు వేడుకుంటున్నారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిబంధనలను సడలించాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ప్రభుత్వ యంత్రాంగం నేరుగా వ్యవసాయ భూముల్లోకి వెళ్లి కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అరుణ్ తదితరులు

ప్రజా సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం

26న సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా


ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఇటీవల నిర్వహించిన ప్రజా చైతన్య యాత్రలో వచ్చిన సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 26న సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నారు. ఈ మేరకు ముద్రించిన పోస్టర్‌ను స్థానిక శ్యామల సెంటర్ వద్ద నున్న సిపిఎం జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి టి.అరుణ్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నగరంలో ఉన్న అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. టిడ్కో ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు. వేలాది మంది ప్రజలు అద్దె ఇళ్లలో అవస్థలు పడుతున్నారని తెలిపారు. బురుగుపూడి వద్ద నివాసయోగ్యం కాని చోట ఇచ్చిన హామీపత్రాలు రద్దు చేసి వారికి వెంటనే స్థలం కేటాయించాలన్నారు. టిడ్కో కాలనీ, నూతన ప్రభుత్వ కాలనీలో మౌలిక సదుపాయాలను కల్పించాలని, సమస్యలను పరిష్కరించాలన్నారు. కూటమి ఇచ్చిన హామీ ప్రకారం పట్టణాల్లో రెండు సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి ఇస్తున్న సహకారం సరిపోవడం లేదని, రూ.5 లక్షల సాయం అందించాలన్నారు. టిడ్కో ఇళ్ల నిర్మాణం కోసం ఇచ్చిన బ్యాంకు రుణాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 26న రాజమండ్రి సబ్ – కలెక్టరేట్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకు ప్రజలు ఇళ్ల సమస్యలపై దరఖాస్తులు తీసుకుని తరలిరావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.పవన్, జిల్లా కమిటీ సభ్యులు బి.పూర్ణిమరాజు, ఐ.సుబ్రహ్మణ్యం నాయకులు ఎస్ఎస్.మూర్తి, వి.రాంబాబు పాల్గొన్నారు.

తాగునీటి సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి -దేవరపల్లి


చంద్రబాబునాయుడు కాలనీకి తక్షణమే తాగునీటి సౌకర్యం కల్పించాలని చంద్రబాబునాయుడు కాలనీ అభివృద్ధి కమిటీ కన్వీనర్ అడపా సూర్యారావు అధికారులను డిమాండ్ చేశారు. సోమవారం కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ ఎ.సూర్యారావు సిపిఎం నాయకులు ఎస్.భగత్ మాట్లాడారు. కాలనీ ఏర్పడి 25 ఏళ్లయినా ప్రజలకు ప్రాథమిక సౌకర్యాలు కల్పించలేదన్నారు. పాలకులు మారుతున్నా సమస్యలు పరిష్కారానికి నోచుకోవట్లేదన్నారు. తాగునీటి సరఫరా లేక రెండు కిలోమీటర్లు వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తుందన్నారు అండర్ గ్రౌండ్ డ్రైన్లు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయన్నారు. మురుగునీరు రోడ్లపైకి చేరుతుందన్నారు. పక్కా రోడ్లు లేకపోవడం వల్ల వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అనంతరం ఎంపిడిఒ, తహశీల్దార్, పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రం అందించారు. ఎంపిడిఒ, పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ కాలనీకి రెండు రోజుల్లో తాగునీరు సరఫరా అయ్యేలా చూస్తామన్నారు. ఇతర సమస్యలను వారం రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఉండవల్లి కృష్ణారావు, కె.రత్నాజీ, పి.సత్యనారాయణ, ఐ.శ్రీనివాసరావు, బి.శ్రీనివాసరావు, అభివృద్ధి కమిటీ నాయకులు అడపా గోవర్ధన్, టి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఎంపిడిఒ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న కాలనీవాసులు

కాంగ్రెస్ ఒబిసి సెల్ జిల్లా అధ్యక్షునిగా కోటేశ్వరరావు

ప్రజాశక్తి - పెరవలి



పెరవలి మండలం అజ్జరం గ్రామానికి చెందిన పెచ్చేటి కోటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ ఒబిసి సెల్ జిల్లా అధ్యక్షునిగా నియమితులయ్యారు సోమవారం జిల్లా అధ్యక్షులు డాక్టర్ టికె.విశ్వేశ్వరరెడ్డి చేతుల మీదుగా ఆయన నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఏ కులానికైనా, మతానికైనా సమన్యాయం జరగాలంటే అదికాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అన్నారు. బిసిలకు రిజర్వేషన్లు చాలా వరకు అమలు కావట్లేదన్నారు. సంపూర్ణంగా అమలు కావాలంటే బిసి కులగణన దేశవ్యాప్తంగా జరగాలన్నారు. తనకు ఈ పదవి అప్పగించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరిగెల అరుణకుమారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్, జిల్లా అధ్యక్షులు విశ్వేశ్వరరావుకు తదితరులకు అయన కృతజ్ఞతలు తెలిపారు,



పింఛను ఇప్పించండి సారూ...

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

చిత్రంలో కనిపిస్తున్న వ్యక్తి ఉండ్రాజవరం రామకృష్ణ కాలనీకి చెందిన తీట్ల మోహన్‌రావు. ప్రస్తుతం అతని వయస్సు 80 ఏళ్లు. కన్న బిడ్డలు దూరంగా ఉండడం, వృద్ధాప్యం మీద పడటంతో అందరూ ఉన్నా ఒంటరిగానే ఉంటున్నాడు. ప్రస్తుతం తన పని తాను చేసుకునేందుకు కూడా ఓపిక లేని పరిస్థితి. ఈ నేపథ్యంలో జీవనాధారం లేక పోషణ కష్టంగా మారడంతో ఇబ్బందులకు గురవుతున్నాడు. ప్రభుత్వాలు మారుతున్నాయి.. పాలకులు మారుతున్నారు గానీ... ఈయనకు పింఛను మాత్రం మంజూరు కావట్లేదు. పింఛను కోసం అనేకేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా కనికరించట్లేదు. ఇక తిరిగే ఓపికా లేక... పింఛను అందక నానా ఇబ్బందులు పడుతున్నాడు. 80 ఏళ్లు వచ్చినా ఎందుకు పింఛను అందట్లేదో తనకే తెలియట్లేదని వాపోతున్నాడు. తన ఆధార్ కార్డులో పుట్టిన సంవత్సరం 1946గా ఉందని, అయినా పింఛను ఇవ్వట్లేదని వాపోతున్నాడు.

పొగాకు గిట్టుబాటు ధరకు కృషి

గుంటూరు పొగాకు బోర్డు ఈడి విశ్వశ్రీ

ప్రజాశక్తి - గోపాలపురం

పొగాకుకు గిట్టుబాటు ధర కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని గుంటూరు పొగాకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.విశ్వశ్రీ తెలిపారు. సోమవారం గోపాలపురం పొగాకు బోర్డులో 2024 –25 ఏడాదికి సంబంధించి పొగాకు కొనుగోళ్ళను ఆమె ప్రారంభించారు. రాజమహేంద్రవరం రీజినల్ మేనేజర్ జి ఎల్‌కె.ప్రసాద్, ఆక్షన్ సూపరింటెండెంట్ అమూల్ డి.శ్యామ్ ఆధ్వర్యంలో కొనుగోళ్లు ప్రారంభించారు. రైతులు హై గ్రేడ్ 27 బేళ్లు తీసుకురాగా నాలుగు కంపెనీలు పాల్గొని కిలో ప్రారంభ ధర కేజీ రూ.290 చొప్పున కొనుగోలు చేసినట్లు తెలిపారు. ముందుగా రైతులు పలు సమస్యలను ఈడి దృష్టికి తీసుకువెళ్లారు. గతేడాది నాణ్యమైన పొగాకు కొనుగోళ్లు ప్రారంభంలో ధర ఒక కేజీ కు 240 లభించిందని కొనుగోళ్లు ముగింపులో ధర 408 రికార్డు స్థాయికి చేరిందన్నారు. రైతులు వద్ద ఉన్న పొగాకు తక్కువ ధరలోనే అమ్మేస్తున్నారని గిట్టుబాటు ధర లభించే సమయానికి రైతుల వద్ద పొగాకు ఉండడం లేదని వాపోయారు. దీంతో రైతులు నష్టపోతున్నారని అన్నారు. ముగింపులో ఇచ్చే ధరను ప్రారంభంలోనే ఇస్తే లాభసాటిగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఈడి మాట్లాడుతూ ఇతర దేశాలలో ఏర్పడిన కొరతను బట్టి అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ ఏర్పడుతుందన్నారు. ఏర్పడిన కొరతను బట్టి నాణ్యమైన పొగాకు అత్యధిక ధర లభిస్తుందన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. టుబాకో బోర్డు అధికారులు మాట్లాడుతూ గోపాలపురం పొగాకు బోర్డు పరిధిలో 2247 మంది రైతులు ఉన్నట్లు తెలిపారు. 2746 రిజిస్ట్రేషన్ బేరన్ లు ఉన్నట్లు తెలిపారు. 4,806.94 హెక్టార్ల విస్తరణ పంట సాగు చేసేందుకు బోర్డు అనుమతి ఇవ్వగా రైతులు 5197.33 హెక్టర్లు పంట సాగు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాదికి 11.33 మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తి కొనేందుకు అనుమతి లభించిందన్నారు. 13.33మిలియన్ కేజీల ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని అంచనా వేశామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ టుబాకో బోర్డ్ గుంటూరు వేణుగోపాల్, మేనేజర్ ఎక్స్టెన్షన్ గుంటూరు దామోదర్, రైతు సంఘ అధ్యక్షులు ఇల్లూరి రాంబాబు, కొర్లపాటి అన్నవరం, నందమూరి సత్యనారాయణ, పరిమి జగదీష్, కూసం రామ్మోహన్ రెడ్డి, ముత్యాల రాయుడు, ప్రత్తిపాటి సత్యనారాయణ, తదితర రైతులు బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.



పొగాకును పరిశీలిస్తున్న ఈడీ విశ్వశ్రీ

పేదరిక నిర్మూలన కోసమే పి4 సర్వే

ప్రజాశక్తి - నిడదవోలు

ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందని, పేదరిక నిర్మూలన, ఉపాధి అవకాశాలు,ఆర్థిక సాయం ప్రభుత్వం అందించేందుకు పి4 సర్వేను నిర్వహించామని సింగవరం పంచాయతీ కార్యదర్శి రవి తెలిపారు. సోమవారం గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ పెన్మత్స వెంకటలక్ష్మి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 8వ తేదీ నుంచి 22వ తేదీ గ్రామంలో పి4 సర్వే నిర్వహించామన్నారు. దారిద్ర్య రేఖకు దిగువనున్న కొన్ని కుటుంబాలను గుర్తించామన్నారు. ఇంకా ఎవరైనా ఉంటే తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటలక్ష్మి వివిధ శాఖల పనితీరుపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు పెన్మెత్స నిర్మల, ఉప సర్పంచ్ వరద రామరాజు, జనసేన గ్రామ అధ్యక్షులు చాల్నాటి చిరంజీవి సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ముప్పిడికి వెల్ఫేర్ అసిస్టెంట్ల అభినందన

ప్రజాశక్తి - కొవ్వూరు

సాంఘిక సంక్షేమ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతో పాటు వెల్ఫేర్ అసిస్టెంట్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాననిసాంఘిక సంక్షేమ ఉద్యోగ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ముప్పిడి రాజు అన్నారు. కొవ్వూరు సాంఘిక సంక్షేమ వసతిగృహంలో హాస్టల్ వెల్ఫేర్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ముప్పిడి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా కొవ్వూరు డివిజన్ పరిధిలోగల సంక్షేమ మరియు విద్యా సహాయకులు అభినందనలు తెలియజేస్తూ ముప్పిడిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు సహాయ సాంఘిక సంక్షేమ అధికారి మేరీ మాత, జిల్లా సాంఘిక సంక్షేమ కార్యాలయం సూపరింటెండెంట్ బాబి, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ల యూనియన్ నాయకులు సుధాకర్, ఉదయ్ కిరణ్, భాస్కర్, శివకుమార్, వంశీ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

టిబి రహిత సమాజమే లక్ష్యం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

జిల్లాలో టిబి నుంచి విముక్తి కలుగుచేసే విధానం ప్రభుత్వ లక్ష్య మని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు అన్నారు. సోమవారం వై.జంక్షన్ వద్ద టిబిపై అవగాహనా ర్యాలీని, అనంతరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాను టిబి లేని సమాజంగా తీర్చి దిద్దే క్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎవరైనా టిబి లక్షణాలున్న వ్యక్తి అనారోగ్యంతో ఆసుపత్రికి వస్తే అట్టివారికి వైద్య పరీక్షలు చేసి పూర్తిస్థాయిలో వైద్యం ఉచితంగా అందిస్తారన్నారు. ప్రతినెలా పౌష్టికాహారం నిమిత్తం రూ.1000 బ్యాంకు ఖాతాకు జమ చేస్తారన్నారు. నిక్షయ మిత్రలుగా నమోదై తమ వంతుగా సహకారం అందించాలని కోరారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతగా పారిశ్రామిక వేత్తలను, కార్పొరేట్ సంస్థలను భాగస్వామ్యం చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో 2023లో 109 గ్రామపంచాయతీలు రజత మెడల్‌కు ఎంపికయ్యాయని తెలిపారు. వాటిలో 77 గ్రామాలు 2025 సంవత్సరానికి సిల్వర్ మెడల్‌కు ఎంపిక అయ్యాయని చెప్పారు. వరసగా మూడో సంవత్సరం కూడా 77 పంచాయతీలు నామినేషన్‌కి వెలితే గోల్డ్ మెడల్ సాధించిన పంచాయతీలుగా నిలుస్తాయన్నారు. జెసి ఎస్.చిన్నరాముడు మాట్లాడుతూ క్షయ అంటువ్యాధి అన్నారు. శరీరంలో ఏ భాగానికైనా ఈవ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. చికిత్సను సక్రమంగా తీసుకుంటే టిబి నుంచి బయటపడొచ్చన్నారు. అనంతరం 106 పంచాయతీలకు టిబి ముక్త్ పంచాయతీ అవార్డులను జెసి, అడిషనల్ డిఎం అండ్‌హెచ్‌ఒ డాక్టర్ ఎన్.వసుధర చేతుల మీదుగా పంచాయతీ సెక్రటరీలకు అందజేశారు. తొలుత కలెక్టర్ జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ.మేరీ వసంత, డాక్టర్ జి.రత్నాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

మురమండలో చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - కడియం

మండలంలోని మురమండ బస్ షెల్టర్‌లో టిడిపి పార్లమెంటరీ కార్యదర్శి ప్రత్తిపాటి రామారావుచౌదరి సోమవారం చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వేసవి నేపథ్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. సుమారు 250 మంది బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి.రామ్మోహన్‌రావు, నందమూరి సూర్యప్రకాశరావు, పోతుల శేషగిరి, కోటిపల్లి లక్ష్మణరావు, పోలేటి వెంకన్న, మార్గని సురేష్, పల్లి వెంకట్రావు, పల్లి సురేష్, కోటిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్లోరినేషన్ యంత్రాల ఏర్పాటు

ప్రజాశక్తి - గోపాలపురం


పంచాయతీ ట్యాంకుల ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా చేసేందుకు లిక్విడ్ క్లోరినేషన్ యంత్రాలను అమర్చినట్లు పంచాయతీ కార్యదర్శి వి.అనురాధ తెలిపారు. సోమవారం గోపాలపురం పరిధిలో ఉన్న ఐదు పంచాయతీ మంచినీటి సరఫరా ట్యాంకులకు లిక్విడ్ క్లోరినేషన్ యంత్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి అనురాధ మాట్లాడుతూ గోపాలపురం ప్రజలకు పంచాయతీ ట్యాంకుల ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా చేసేందుకు ఆటోమేటిక్‌గా లిక్విడ్ క్లోరినేషన్ జరుగుతుందన్నారు. ఒక్కొక్క ట్యాంకు రూ.32వేల ఖరీదైన యంత్రాలను మొత్తం రూ.1.60లక్షలతో ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షునిగా గంగాధర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఐఎట్‌టియుసి జిల్లా అధ్యక్షునిగా వాసంశెట్టి గంగాధర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ జి.సంజీవరెడ్డి ద్వారా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక కంబాలచెరువు వద్ద నున్న ఆయన కార్యాలయంలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో వాసంశెట్టి మాట్లాడారు. ఐఎన్‌టియుసితోనే తన ప్రస్థానం ప్రారంభమైందన్నారు. నాడు మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు సారథ్యంలో మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ సలహాల మేరకు కార్మికులకు అండగా నిలబడి వారి హక్కులు పరిరక్షించడానికి ఉద్యమాలు చేశానని తెలిపారు. ప్రస్తుతం వైసిపిలోఉన్నప్పటికీ సంజీవరెడ్డి తనను హైదరాబాద్‌కు పిలిపించుకుని జిల్లా అధ్యక్షునిగా పనిచేయాలని సూచిస్తూ ఆర్డర్స్ ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో పలు ఫ్యాక్టరీల్ల కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



వర్గీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ

ప్రజాశక్తి-గోకవరం

ఎస్‌సి వర్గీకరణపై కేబినెట్ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా అఖిల భారత మాలల సంఘాల పిలుపు మేరకు గోకవరంలో సోమవారం వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక దేవిచౌక్ వద్ద ఉన్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి ఎస్‌సి నాయకులు గుల్లా ఏడుకొండలు, బి.అబ్బులు, బిజ్జి రాజు, అంబటి అబ్రహాం, మడికి మైనర్‌బాబు, తదితరులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి తహశీల్దార్ సాయిప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని 2011 లెక్కలు ప్రకారం మాలలను జనాభా తక్కువ చూపించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాలలను అనగదొక్కే విధంగా వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేయడం సిగ్గుచేటు అన్నారు. వర్గీకరణ వద్దు ఐకమత్యం ముద్దు అంటూ నినాదాలు చేశారు. వర్గీకరణను ఆపకపోతే పోరాటం ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ మోహన్, మచ్చ మురళి, గోలి చిన్ని, అంబటి జయబాబు, అంబటి ప్రసన్న, నగారపు నాగరాజు, కొల్లం సంపత్ కుమార్, మెప్పిల్లి జయరాజు, ఇజ్జిన కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న మాల సంఘాల నాయకులు

పెరవలి : పెరవలి నిడదవోలు ఉండ్రాజవరం మండలాలకు చెందిన బిఎస్‌పి నాయకులు రాజమహేంద్రవరంలోని కలెక్టరేట్ వద్ద వర్గీకరణకు వ్యతిరేకంగా ధర్నా చేశారు. అనంతరం అధికారులకు వినత పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్‌సి వర్గీకరణ బిల్లును ఆమోదించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఈ బిల్లు వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్నాల విజయ్‌కుమార్, చల్లబత్తుల సత్యానందం, బయ్యే మనేంద్ర, బద్ద జాన్, సిర్రా రాజు, డొల్ల జాషువా, వి.సుధాకర్, బత్తుల వెంకటరత్నం పాల్గొన్నారు.

రత్నాజీకి సన్మానం

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు గ్రామానికి చెందిన కవి నేలపూరి రత్నాజీని సోమవారం రాజమహేంద్రవరంలోని ఆనం రోటరీ క్లబ్‌లో అంతర్జాతీయ శ్రీశ్రీ కళా వేదిక సిఇఒ కత్తిమండ ప్రతాప్, బోయి భీమన్న భార్య బోయి హైమావతి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. 'ఉద్దానం' కిడ్నీ సమస్య బాధితులపై రాసిన కవితకు జాతీయ స్థాయి పోటీలో ద్వితీయ బహుమతి వచ్చింది. రత్నాజీ ఇప్పటికే పలు అవార్డులు అందుకుని రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారని నిర్వాహకులు ప్రశంసించారు. ఈ సందర్భంగా రత్నాజీని బహుజన రచయితల వేదిక రాష్ట్ర కన్వీనర్ తంగిరాల సోనీ, నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆచార్య చల్లపల్లి స్వరూపరాణి, అంబేద్కర్ సాహిత్య వేదిక అధ్యక్షులు కెపెద్దిరాజు, బిఎస్‌పి కొవ్వూరు నియోజకవర్గం కన్వీనర్ వార రాజు అభినందించారు.



ప్రజాశక్తి
www.prajasakti.com

ఇంటింటా సర్వే నిర్వహిస్తాం : కలెక్టర్

ప్రజాశక్తి - బిక్కవోలు

బలబద్రపురం గ్రామంలో కేన్సర్ కేసులు ఎక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో గ్రామంలో ఇంటింటా సర్వే నిర్వహిస్తామని కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. సోమవారం స్థానిక ఎంఎల్ఎ నల్లమిల్లి రామకృష్ణారెడ్డితో కలిసి ఆమె విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. జిఎస్ఎల్ మెడికల్ కాలేజ్ నుంచి కేన్సర్ స్క్రీనింగ్ బస్సు ద్వారా నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజ్ నుంచి ప్రొఫెసర్స్ బృందం వచ్చి సర్వే నిర్వహిస్తుందన్నారు. కొద్దిరోజులుగా గ్రామంలో కేన్సర్ కేసులు ఎక్కువ నమోదవుతుఆన్నయని, ఈ నేపథ్యంలో ప్రజల్లో ఆందోళన నెలకొన్న మాట వాస్తవమేనన్నారు. ఐదు రోజుల క్రితం ఎంఎల్ఎ రామకృష్ణారెడ్డి బలబద్రపురం గ్రామం గురించి అసెంబ్లీలో ప్రస్తావించారని తెలిపారు. దీంతో ప్రభుత్వం తరపున అధికారులు స్పందించారన్నారు. డోర్ టు డోర్ సర్వే లైన్స్ చేశామన్నారు. కేన్సర్‌తో బాధపడుతున్న వారిని గుర్తించామన్నారు. కేన్సర్‌తో చనిపోయిన వారి కుటుంబాల్లో కేన్సర్ ఆనవాళ్లను గుర్తించామన్నారు. 15 మందికి చికిత్స అందిస్తున్నామన్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. 19 మంది ఇప్పటి వరకు కేన్సర్ చికిత్స పొందారన్నారు. వారిలో త్రోట్, స్కిన్, రొమ్ము, బ్రెయిన్ ఇలా వివిధ రకాల కేన్సర్లు నమోదయ్యాయని తెలిపారు. బ్రెస్ట్ కేన్సర్, సర్వేకల్ కేన్సర్, వ్యాక్సినేషన్ కూడా స్టార్ట్ చేశామని తెలిపారు. 33 బృందాలను గ్రామంలో ఏర్పాటు చేశామన్నారు. ఈ బృందం 38 కేసులను అనుమానిత కేసులుగా నమోదు చేసిందన్నారు. హెూలీ బాబా కేన్సర్ రీసెర్చ్ టీం కూడా ఇక్కడే ఉందన్నారు. అవసరమైతే వారి సాయం కూడా తీసుకుంటామని తెలిపారు. 36 కుటుంబాల్లో కేన్సర్ మరణాలు జరిగాయన్నారు. వివరాలు సేకరిస్తున్నామని, ఐసిఎంఆర్ లెక్కల ప్రకారం 8 మందికి బెస్ట్ కేన్సర్ నిర్ధారణ జరిగిందన్నారు. ఎంఎల్ఎ నల్లమిల్లి


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ, కలెక్టర్

రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అధికారులు మూల కారణం అన్వేషించినప్పుడు మాత్రమే పరిష్కారం లభిస్తుందన్నారు. పూణే నుంచి సైంటిస్ట్‌లను రప్పించి జల, వాయు కాలుష్యంనకు సంబంధించిన పరీక్షలను నిర్వహిస్తామన్నారు. రాత్రి సమయంలో కాలుష్యరహిత వాయువులు వదలడం వల్ల పొలాలు నాశనం అవుతున్నాయని రైతులు చెబుతున్నారన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరి నుంరి బ్లడ్ శాంపిల్స్ తీసుకుని కేన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అధికారులను కోరారు.

క్షయ నివారణపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - యానాం

ప్రపంచ క్షయ నివారణా దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి డిడి టి.రవిశంకర్ ఆధ్వర్యంలో క్షయవ్యాధి నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పృథ్వీ, ఇతర డాక్టర్లు, నర్సులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో యువతకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిసా నర్సింగ్ కళాశాల ఉపాధ్యాయులు బాపిరాజు, సత్యశ్రీ, యువజన అధికారి తిర్రి గోపి పాల్గొన్నారు. అలాగే జిప్మెర్‌లో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో సిబ్బంది నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా జిప్మెర్ ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి ఆనంద్రాజ్ మాట్లాడుతూ క్షయవ్యాధిపై సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలామంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. వ్యాధి ప్రాథమిక దశలోనే చికిత్స పొంది రెగ్యులర్‌గా మందులు తీసుకుంటే ఈ వ్యాధిని నివారించవచ్చునన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని అన్నవరప్పాడు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పిట్ల వేమవరం గ్రామానికి చెందిన మాకా సురేష్(31), నేతల హనుమంతు(26) మృతి చెందారు. అన్నవరప్పాడు పనికి వెళ్లి తిరిగి వారి గ్రామానికి బైకుపై వెళ్తుండగా అన్నవరప్పాడు సెంటర్‌కు వచ్చేసరికి రావులపాలెం వైపు నుంచి తణుకు వైపు వెళ్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో మాకా సురేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన హనుమంతును ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. వీరి మృతితో ఇరు కుటుంబాల్లో విషాదం అలముకుంది. మృతుడు సురేష్ తండ్రి మాకా వెంకటేశులు ఫిర్యాదుపై కేసు నమోదు చేశామని ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట రైల్వే స్టేషన్ పరిధిలోని బిక్కవోలు - అనపర్తి రైల్వే స్టేషన్‌ల మధ్య గుర్తుతెలియని వ్యక్తి రైలునుంచి జారిపడి దుర్మరణం చెందాడు. మృతుడు వయస్సు సుమారు 50 నుంచి 55 వరకూ ఉంటుందని,ఆలీవ్ గ్రీన్ ఫ్యాంట్, తెలుపు, కాఫీరంగు డిజైన్ కలిగిన చొక్కా, రెయిన్ కోటు ధరించి ఉన్నాడని రైల్వే ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. కీమెన్ వి.కొండబాబు ఇచ్చిన సమాచారంపై మృతదేహనికి పంచనామా నిర్వహించి కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు ధర్యాప్తు చేస్తున్నారు.

15 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - సీతానగరం

నాటు సారా రవాణా సమాచారం మేరకు సోమవారం సీతానగరం పోలీసులు ముగ్గుళ్ళ గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ముగ్గుళ్ళ గ్రామానికి చెందిన గోరుముచ్చి వీరాస్వామి నాటుసారా తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. 15 లీటర్ల నాటు సారా, బైకును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి, వీరాస్వామిని అరెస్టు చేశారు. కోర్టులో హాజరు పరుస్తామని సీతానగరం ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి - అంబాజీపేట

పుల్లేటికుర్రు పరిధి చినలంకలో గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. ప్రధాన రోడ్డుపై మతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా అంబాజీపేట ఎస్ఐ కె.చిరంజీవి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ప్రమాదం తెల్లవారు జామున జరిగి ఉంటుందన్నారు. మహిళ వయసు 35 ఏళ్లు ఉంటుందని, నాలుగు రోజుల నుంచి ఆమె అంబాజీపేట పరిధిలోని పరిసర ప్రాంతాలలో సంసరిస్తోందని స్థానికులు తెలిపారు. మృతదేహాన్ని అమలాపురం ఆసుపత్రికి తరలించమని ఎస్ఐ తెలిపారు.

ఎసిబి వలలో ఎస్ఐ గుణశేఖర్

ప్రజాశక్తి - పిఠాపురం

పిఠాపురం రూరల్ ఎస్ఐ గుణశేఖర్ రూ.20 వేలు లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు చిక్కారు. ఓ కేసు విషయమై పి.దొంతమూరు గ్రామానికి చెందిన కె.దుర్గాప్రసాద్, ఎస్.గంగరాజు నుంచి లంచం తీసుకుంటుండగా ఎస్ఐ ఎల్. గుణశేఖర్, ఆయన వ్యక్తిగత డ్రైవర్ శివను ఎసిబి అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఎసిబి డిఎస్‌పి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి. ఈ ఘటనపై కాకినాడ అడిషనల్ ఎస్‌పి మనీష్ దేవరాజ్‌పాటిల్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఆరా తీస్తున్నారు.

సారా స్థావరాలపై దాడులు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలోని 17 గ్రామాల లంకల పరీవాహక ప్రాంతాలలో ఎక్సైజ్ ఎస్ఐ అన్నవరం తన సిబ్బందితో సోమవారం విస్తతంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో వెలిచేరు శివారు లంకల ఇసుక తిన్నెల్లో నాటు సారా తయారు చేయడానికి నిలువ ఉంచిన 6 వందల లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి నాటు సారా తయారీకి ఉపయోగించే సామగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

అవినీతి రహిత పాలనే లక్ష్యం

ప్రజాశక్తి - సీతానగరం

అవినీతి రహిత పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణ అన్నారు. సోమవారం కూనవరం గ్రామంలో ఆయన పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. తొలుత అంబేద్కర్, జగజ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి వాళులర్పించారు. రెండు కిలోమీటర్లు రహదారి పంట పొలాల్లోకి వెళ్లకుండా ఉందని 400 ఎకరాల అయకట్టు రైతులు ఇబ్బందులు పడుతున్నామని నేదునూరి నరసింహారావు వినతిపత్రం అందించారు. ఎస్‌సి కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని, గృహ నిర్మాణ బిల్లుల కోసం పలువురు ఏకరువు పెట్టారు. కొన్ని సమస్యలను అక్కడిక్కడే ఎంఎల్ఎ పరిష్కరించారు. పెద్ద సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామనిహామీ ఇచ్చారు. అనారోగ్యంతో బాధ పడుతున్న పలువురికి భరోసా కల్పిస్తూ ఆర్థిక సాయం అందించారు. తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కడలి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి- గోపాలపురం

ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు దొండపూడి హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని కొండవీటి విద్యాసంస్థలు కరస్పాండెంట్, కెఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కెఎస్‌డి.ఆశీర్వాదం అన్నారు. సోమవారం మండలంలోని దొండపూడి గ్రామంలో హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆశీర్వాదం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఐదేళ్లుగా ప్రతి ఏటా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. చలివేంద్రంకు ఆశీర్వాదం నాలుగు వాటర్ క్యాన్లను బహుకరించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు , హెల్పింగ్ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా హోం మంత్రి పుట్టినరోజు

ప్రజాశక్తి-కడియం

మండలంలోని దుళ్ల గ్రామపంచాయతీలో టిడిపి తెలుగు యువత అధ్యక్షులు ముమ్మిడిదేవి నాగేశ్వరరావు, కంటిపూడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పుట్టినరోజును సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా గ్రామంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరూ కలిసి కేక్ కటింగ్ నిర్వహించి, మంత్రి అనితకు శుభాకాంక్షలు తెలిపారు.ఏేడుకలో పాల్గొన్న వందలాది మందికి స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో కులపాకుల సత్తిబాబు, కె.సత్యనారాయణ, ప్రత్తి ప్రకాష్, విఒఎలు, అంగన్‌వాడీలు,ఆశాలు పాల్గొన్నారు.

120 మందికి భోజనం, కూల్ డ్రింక్స్ అందజేత

ప్రజాశక్తి - తాళ్లపూడి

తాళ్లపూడి గ్రామానికి చెందిన మంగన్న సర్జికల్ అండ్ మెటర్నిటీ నర్సింగ్ హోమ్ డాక్టర్ మూర్తి ఆర్థిక సహాయంతో సోమవారం 120 మంది అభాగ్యులకు భోజనం ప్యాకెట్లు కూల్ డ్రింక్స్ అందించామనిదేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ అధినేత ప్రత్తిపాటి అబేద్నెగో తెలిపారు. కొవ్వూరు గోష్పాద క్షేత్రం, బొమ్మూరు రూతు వృద్ధుల ఆశ్రమం, గుడ్ కేర్ ఆశ్రమం, కుష్టు రోగుల ఆశ్రమం, పుష్కర ఘాట్ వద్ద ఉన్న అభాగ్యులకు వీటిని అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి నాగరాజు, ప్రభాస్, కిషోర్, ప్రకాష్ పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికి కృషి

ప్రజాశక్తి - కడియం

రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చియ్య చౌదరి అన్నారు. కడియం ఏరియా వెటర్నరీ హాస్పిటల్‌లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆవు, గేదె, లేగదూడల ప్రదర్శన సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ పాల్గొని మాట్లాడారు. పాడి రైతుల కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ సత్యవతి, ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ ఎం.వెంకటేశ్వర్లు, సహాయ సంచాలకులు డాక్టర్ జి.రవివర్మ, తదితరులు పాల్గొన్నారు.

నాగేశ్వరరావుకు ఉత్తమ సేవా పురస్కారం

ప్రజాశక్తి - పెరవలి

మండలం కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మల్టీపర్పస్ హెల్త్ సూపర్‌వైజర్‌గా పని చేస్తున్న కెవి.నాగేశ్వరరావు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. రాజమహేంద్రవరంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎన్ వసుంధర చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ భావన మధు పూర్ణచంద్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కోలా సీతయ్యనాయుడు ఎంపిపి కె.సీతారాంప్రసాద్ వైద్యులు కె.హేమరాజ్ పి.తేజశ్రీ, టిబి కో-ఆర్డినేటర్ ఆశాజ్యోతి సిహెచ్ఒ జయమణి, ఎంపిహెచ్ఒ సత్యేంద్రకుమార్, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

మహారాజశ్రీ సీనియరు సివిల్ జడ్జి వారి కోర్టు, రాజోలు

ఒ.యస్ నెం. 85/2014

మధ్య:
శ్రీమతి పాండ శాంత (డైడ్) అండ్ అదర్స్ -వాది
మరియు
శ్రీమతి మహంతి సత్యవతి (డైడ్) అండ్ అదర్స్ -ప్రతివాదులు

రెస్పాండెంట్ నెం-13:
మహంతి శ్రీనివాసు, తండ్రి: నారాయణ, హిందూ, వయస్సు 42 సంIIలు, వ్యాపారం, హౌస్ నెంబర్ 30-136, 7-7/1, సుధా నగర్ ఓల్డ్ సైఫయగూడ, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు ఇలాకా.

దావా సమను

పై నెంబరు పిటీషన్ నందు శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీకు నోటీసు అమలు నిమిత్తము శ్రీ కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా **దివి. 04-04-2025 తేదీకి మీ హాజరు నిమిత్తము వాయిదా వేసినారు.** సదరు వాయిదాకు మీరు స్వయముగా గాని, వకీలు ద్వారా గాని పై కోర్టులో పై తేదీన **ఉదయం గంII 10.30 నిIIలకు** హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు కోర్టు వారికి తెలుపవలెను. లేని యెడల మీ పరోక్షమున దావా విచారించబడును.

అడబాల త్రినాధ ప్రభాకరరావు
అడ్వకేటు, కొత్తపేట
తేది:24-3-25 సెల్:9494429922

కవి డాక్టర్ జొన్నకూటికి సన్మానం...

ప్రజాశక్తి - తాళ్లపూడి

పద్మభూషణ్ డాక్టర్ బోయి భీమన్న రచనలపై పరిశోధనా పత్రం సమర్పించిన తాళ్లపూడి మండలం పైడిమెట్ట గ్రామానికి చెందిన కవి డాక్టర్ జొన్నకూటి ప్రమోద్‌కుమార్ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో సత్కారం అందుకున్నారు. ఎపి ప్రభుత్వ, భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ, భీమన్న సాహితీ నిధి ట్రస్ట్ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో సిఇఒ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ ఆధ్వర్యంలో రాజమండ్రిలో జరిగిన బోయి భీమన్న జాతీయ సాహిత్య సదస్సులో డాక్టర్ ప్రమోద కుమార్‌కు ఈ పురస్కారం అందించారు. జొన్నకూటికి పురస్కారం లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ప్రమోద్ కుమార్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో బోయి భీమన్న సతీమణి హైమావతి, జాతీయ కార్యదర్శి ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ టి.పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, KARNID VENKATESULU, S/o. Surya chandra Rao, D.No. 2-203, Pedapativari Street, George Peta (V), and Gramapanchayati, Tallarevu Mandalam, Kakinada Dist., A.P.

In my **Passport No: NO 642313** issued by R.P.O. Visakhapatnam / Hyderabad. The name of my sur name was wrongly noted as **KARNEEDI** instead of **KARNIDI** with regard to the correction. Hence my surname's correct name **KARNIDI** for all purpose.

'మెప్మా'కు గిన్నిస్ రికార్డ్స్‌లో స్థానం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రభుత్వ సహకారంతో మహిళల సాధికారతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని కమిషనర్ కేతన్ గార్గ్ అన్నారు. 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' సంధర్భంగా ఒక్క రోజులో లక్షకి పైగా ఉత్పత్తులను ఆన్ లైన్‌లో విక్రయించినందుకు మెప్మా సంస్థకు గిన్నీస్ రికార్డ్స్‌లో స్థానం దక్కింది. ఈ సందర్భంగా మెప్మా సిబ్బందిని అభినందించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళా సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను ఆన్ లైన్ ద్వారా విక్రయించే అవకాశం కల్పించామన్నారు. రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో 4,200 ఉత్పత్తులు విక్రయించామన్నారు. ఎస్‌హెచ్‌జి సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను లక్ష్యానికి మించి కొనుగోలు చేశారన్నారు. 9,191 మంది మెప్మా సభ్యులు ఈ కామర్స్ బిజినెస్ ఆన్ లైన్ ట్రైనింగ్‌కు ఒకే సమయంలో హాజరై నందుకు గిన్నీస్ రికార్డ్స్‌లో స్థానం లభించిందని తెలిపారు. ఈ సర్టిఫికెట్‌ను కమిషనర్ చేతుల మీదుగా మెప్మా సిబ్బందికి అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ పివి.రామలింగేశ్వర్, ఎస్ఇ ఎం.సిహెచ్.కోటేశ్వరరావు, సిటీ ప్లానరు జి.కోటయ్య, డిప్యూటీ కమిషనరు ఎస్.వెంకటరమణ, మున్సిపల్ ఆరోగ్య అధికారి ఎ.వినూత్న, సిఎంఎం. రామలక్ష్మి, సెక్రటరీ శైలజవల్లి పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, దేవరపల్లి మండలం, యాదవోలు గ్రామంలో డోర్ నెం. 6-126, సాధనాల శివప్రసాద్, S/o. సత్యనారాయణ అను నా యొక్క పాస్‌పోర్టు నెం. **T 8542623,** ది. 11-01-2025వ తేదీన యాదవోలు నుండి తణుకు వెళ్ళుచుండగా దేవరపల్లి మండలం, యర్నగూడెం గ్రామంలో నా యొక్క పాస్‌పోర్టు పడిపోయినది. ఎవరికైనా దొరికినచో నా ఫోన్ నెంబరుకు లేదా మా అడ్రసుకు తెలియజేయగలరు.

సాధనాల శివప్రసాద్
S/o. సత్యనారాయణ
సెల్: 8008117230

పరీక్షా కేంద్రాల్లో విసి తనిఖీలు

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ అనుబంధ కళాశాలలల్లోని పరీక్షా కేంద్రాల్లో విసి ఎస్.ప్రసన్నశ్రీ సోమవారం తనిఖీలు నిర్వహించారు. రాజమహేంద్రవరంలోని ఎకెసి డిగ్రీ కాలేజ్, ఆదిత్య డిగ్రీ కాలేజ్, రాజీవ్ గాంధీ డిగ్రీ కాలేజీల్లో జరుగుతున్న డిగ్రీ, బిఇడి, లా పరీక్షలను ఆమె పరివీలించారు. ఆమె మాట్లాడుతూ ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని విశ్వ విద్యాలయం అనుబంధ కళాశాల్లలో డిగ్రీ 4, 6 సెమిస్టర్స్ పరీక్షలు ప్రారంభమయ్యాయని తెలిపారు. 109 కేంద్రాల్లో సుమారు 22 వేల మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. బిఇడి, బిపిఇడి, డిపిఇడి 1 సెమిస్టర్ పరీక్షల నిమిత్తం 20 కేంద్రాల్లో 2,500 మంది, లా 8,10 సెమిస్టర్ పరీక్షలకు 3 కేంద్రాల్లో 500 మంది పరీక్షలకు హాజరవుతున్నారని చెప్పారు.


పరీక్షా కేంద్రాల్లో పరిశీలిస్తున్న విసి ప్రసన్నశ్రీ

వేసవి కాలంలో విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. కరెంట్ సమస్యలు లేకుండా, శుభ్రమైన వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. సిసి కెమెరాలను ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్నారు. ఏదైనా సమస్య తలెత్తితే సంబంధిత పరీక్షా కేంద్రంపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

IN THE COURT THE HON'BLE I ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR

CRL.M.P.NO.1427 OF 2024
IN
CRL.R.P.SR.NO.2739 OF 2024

BETWEEN:
M/s.EENADU TELEVISION (P) LTD., ... **PETITIONER**
AND
M/s.SRI MARUTHI DIGITAL NETWORK And others ... **RESPONDENTS**

R-1 M/s.SRI MARUTHI DIGITAL NETWORK, H.No.2-143, Simhadrinagar, Valasapakala, Kakinada (Rural), East Godavari District-533 005.

R-2 D.SRINIVAS RAO, Authorized Signatory of M/s.SRI MARUTHI DIGITAL NETWORK, H.No.2-143, Simhadrinagar, Valasapakala, Kakinada (Rural), East Godavari District-533 005.

NOTICE

The Petitioner had filed the above Criminal Petition seeking to condone the delay of (16) days in filing the above Revision Petition within the time against the Respondents which includes you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above criminal petition and the matter is posted to 09.04.2025 at 10.30 a.m. Therefore, you may appear before the Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law.

(BY ORDER OF THE COURT)
T NARASIMHA RAO
Advocate
Flat no 106, plot no 72
Road no 3, sreenivasapuram
Vanasthali puram
Hyderabad -70
Cell No: 8341658416
Consel for petitioner

ప్రయివేటుకు దీటుగా వైద్య సేవలు

సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రయివేటు ఆసుపత్రులకు దీటుగా రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నట్లు సిటీ ఎంఎల్ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. గోదావరి జిల్లాల్లో ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ ఆసుపత్రిని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తున్నామని, భవిష్యత్తులో రోగులకు సూపర్ స్పెషాలిటీ సేవలు అందేలా తీర్చిదిద్దుతామని చెప్పారు. సోమవారం ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మార్చురీలో శవాలపై డబ్బు సంపాదించే వారందరిని గుర్తించి ఏరి పారేస్తున్నామన్నారు. సిబ్బంది కొరతను తీర్చేందుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చారని, అయినా ఇంకా 40 శాతం సిబ్బంది కొరత ఉందని తెలిపారు. మార్చురీకి ఇచ్చిన రూ.50 లక్షల విలువైన ఫీజర్లను రోటరీ క్లబ్ నిర్వహిస్తోందని, ఆర్ఒ ప్లాంటు ఏర్పాటు చేశామని, పేపరు మిల్లు ద్వారా రూ.50


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వాసు

లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. 150 పడకల గైనిక్ ఎంసిహెచ్ బ్లాక్‌ను సిద్ధం చేశామని తెలిపారు. అనంతరం ఈ బ్లాక్‌లో రూ.1.5 కోట్లతో ఏర్పాటు చేసిన ఫైబ్రో లివర్ స్కాన్‌ను ఆయన ప్రారంభించారు. ఆయన వెంట టిడిపి నాయకులు కాశి నవీన్ కుమార్, రెడ్డి మణేశ్వరరావు, ఉప్పులూరి జానకి రామయ్య, కడలి రామకష్ణ, మరుకుర్తి రవి యాదవ్, రాచపల్లి ప్రసాద్, దాస్యం ప్రసాద్, సంసాని ప్రసాద్, బొమ్మనమైన శ్రీను, బోను ఈశ్వరి, కానేటి కృపామణి, తుళ్లి పద్మ తదితరులున్నారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, అర్తమూరు

టెండరు నోటీసు

రి.క. నెం.13/2025 తేది.24-03-2025

తూర్పుగోదావరి జిల్లా, మండపేట మండలంలోని అర్తమూరు గ్రామపంచాయతీకి 2025-26 సంIIనకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా సామాన్లు సప్లై చేయుటకు గాను టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 29-3-2025 సంIIరం తేదీ శనివారం మధ్యాహ్నం గంII 12.00 ల వరకు అర్తమూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతిని మరియొకరిచే గాని టెండర్లు తీసుకొనబడి సదరు సీల్డు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గంII 3.00 లకు అప్పటికి హాజరైన టెండరుదారుల సమక్షములో తెరవబడును. టెండరు ప్రక్రియకు సంబంధించి ఇతర విషయములు కొరకు గ్రామ పంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరింపబడవు.

షెడ్యూలు

వ.నెం.	సప్లయి అయిటముల వివరము	టెండరు ధరావత్తు
1	2025-2026 సంవత్సరమునకు గాను అర్తమూరు గ్రామపంచాయతీకి కావలసిన ముగ్గు, బ్లీచింగ్, మొII ప్రజారోగ్య సామాన్లు సప్లయి చేయుటకు	రూ. 200/-
2	2025-2026 సంవత్సరమునకు గాను అర్తమూరు గ్రామపంచాయతీకి కావలసిన చేతిపైపులు మరియు కుళాయి విడిభాగములు సప్లయి చేయుటకు	రూ. 200/-
3	2025-2026 సంవత్సరమునకు గాను అర్తమూరు గ్రామపంచాయతీకి కావలసిన వీధి దీపముల విడిభాగములు మరియు క్రొత్త ఎల్ఇడి లైట్లు సప్లయి చేయుట	రూ. 200/-
4	2025-2026 సంవత్సరమునకు గాను అర్తమూరు గ్రామపంచాయతీకి కావలసిన స్టేషనరీ సామాన్లు సప్లయి చేయుటకు	రూ. 100/-
5	2025-2026 సంవత్సరమునకు గాను అర్తమూరు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి కావలసిన పండుగ బట్టలు, సబ్బులు, నూనె మరియు ఇతర సేఫ్టీకిట్స్ సప్లయి చేయుట	రూ. 100/-

సం/- **శ్రీమతి గొలుగూరి అన్నపూర్ణ** సర్పంచ్, గ్రామపంచాయితీ, అర్తమూరు
సం/- **యస్.అనిల్‌కుమార్,** పంచాయితీ కార్యదర్శి గ్రామపంచాయితీ. అర్తమూరు, మండపేట మండలం

గ్రామపంచాయతీ కార్యాలయం, జగన్నాధపురం
గోపాలపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా

టెండరు ప్రకటన

రి.క. నెం. /2025 తేది.12-03-2025

తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం మండలం, జగన్నాధపురం గ్రామపంచాయతీ నందు 2025-2026 సంవత్సరమునకు అనగా ది. 01-04-2025 నుండి 31-03-2026 వరకు ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు టెండర్లు పిలుచుటకు ది. 17-03-2025 వరకు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు ఉదయం 10.30 నిIIలకు టెండర్లు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, లేక అధికారం ఇవ్వబడిన వారిచే గాని టెండర్లు తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్ నందు చూపబడిన టెండర్లు డిపాజిట్లు చెల్లించి రశీదు జతపరచవలెను. ఇతర వివరములు కార్యాలయం పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1	ప్రజారోగ్య పారిశుద్ధ్య నిర్వహణ - 3	రూ. 100/- (1కి)
2	రక్షిత మంచినీటి పథకములు నిర్వహణ - 1	రూ. 100/- (1కి)
3	వీధి దీపములు రిపేరు చేయుటకు - 1	రూ. 100/- (1కి)
4	బుక్స్ & స్టేషనరీ సామానులు సరఫరా - 1	రూ. 200/-
5	విద్యుత్ విడి పరికరములు కలెక్టర్ అప్రూవల్ ఆథరైజ్డ్ డీలర్లు మాత్రమే	రూ. 200/-
6	పి.హెచ్. సామానులు సప్లయి - 1	రూ. 200/-

పై అయిటములు కాలపరిమితి 2025-2026 అనగా 01-04-2025 నుండి 31-03-2026 వరకు

సం/- **ఈర్పిన రామ సత్యవతి,** సర్పంచ్ గ్రామపంచాయతీ, జగన్నాధపురం గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా
సం/- **తానేటి నవీన,** పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ, జగన్నాధపురం గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయము, ఎ.అన్నవరం

ఆర్.సి. నెం.2/2025 ది.22-03-2025

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్
టెండరు నోటీసు

ఇందుమూలంగా శంఖవరం మండలం, ఎ.అన్నవరం గ్రామపంచాయతీ, ది. 29-03-2025 సంవత్సరం మధ్యాహ్నం గంII 2.00 లకు సమయం నందు శంఖవరం మండలం, ఎ.అన్నవరం గ్రామపంచాయతీకి చెందిన ఈ దిగువ ఐటంకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం గంII 4.00 లకు టెండరు దారుల సమక్షంలో తెరచి ఎక్కువ రేట్లకు ఐటం నెం.1 కు గాను ఎక్కువ రేటు లకు వేసిన టెండర్‌ను అదేవిధంగా నిబంధనలకు గ్రామపంచాయతీ తీర్మానం, శ్రీ జిల్లా పంచాయతీ అధికారి వారి ఆమోదం మేరకు అప్పగించబడును. ఇందు పై సదరు ఐటం కి ది. 14-02-2025న సీల్డ్ టెండర్స్ తీసుకొనగా సంవత్సరం ఒక్కింటికి రూ. 1,90,000/- చొప్పున సీల్డ్ టెండర్ ఒకరు వేయగా, వేరొక్కరు ది. 15-03-2025 న గ్రామపంచాయతీ తీర్మానం సమయంలో ఒక వ్యక్తి దరఖాస్తును 2,10,000/-లకు హెచ్చుకు ఇవ్వవలసిందిగా ఇచ్చుచు వారి దరఖాస్తులో ప్రతి ఐదు సంవత్సరాలకి ఒకసారి 10% చొప్పున అద్దెని కూడా పెంచుటకు గడువు 15 సంవత్సరములు అనంతరం వారిచే ఏర్పాటు చేసిన ప్రతి వస్తువులు పంచాయతీ వారికే విడిచి (జనరేటర్‌తో సహా), 3 షాపులు వారికే కేటాయింపు చేయుటకు వాటికి అద్దెలు చెల్లించుటకు దరఖాస్తులో చేసియున్నారు.

ఇందుపై షరతులు మరియు గ్రామపంచాయతీ నందు గల ఇతర షరతులు ప్రకారంగా సీల్డ్ టెండర్స్ తీసుకొనబడును. ఇతర వివరములు గ్రామపంచాయతీ పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	ఐటం వివరం	కాలపరిమితి	డిపాజిట్ మొత్తం మరియు దరఖాస్తు రుసుము
1.	పాత బస్టాండ్ వద్ద గల షాపింగ్ కాంప్లెక్స్‌ప 1, 2 అంతస్తులకు	15 సంవత్సరాలు	5,000 500 రూ. 5,500/-

సం/- **శెట్టిబత్తుల కుమార్‌రాజా,** సర్పంచ్ గ్రామపంచాయతీ, ఎ.అన్నవరం
సం/- **వాడ్రేవు చక్రవర్తి,** పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ, ఎ.అన్నవరం

గ్రామపంచాయతీ కార్యాలయము, ఎ.అన్నవరం

ఆర్.సి. నెం.2/2025 ది.22-03-2025

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్
టెండరు నోటీసు

ఇందుమూలంగా శంఖవరం మండలంలో ఉన్న ఎ.అన్నవరం గ్రామపంచాయతీలో ది. 29-03-2025వ తేదీన మధ్యాహ్నం 2.00 లకు సమయం నందు శంఖవరం మండలం, ఎ.అన్నవరం గ్రామపంచాయతీకి చెందిన ఈ దిగువ ఐటంకు సీల్డు టెండర్లు తీసుకొనబడును. అదేరోజు సాయంత్రం గంII 4.00 లకు టెండరుదారుల సమక్షంలో తెరచి ఎక్కువ రేట్లకు వేసిన టెండర్‌ను ఆమోదించి పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, లేక వారి అధికారం ఇవ్వబడిన మరియొకరిచే గాని టెండర్లు తెరవబడును. టెండర్ దాఖలు చేయువారు షెడ్యూల్ నందు చూపబడిన టెండర్లు డిపాజిట్లు చెల్లించి రశీదు జతపరచవలెను. ఇతర వివరములు కార్యాలయ పనివేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	వివరం	డిపాజిట్	కాలం	దరఖాస్తు రుసుము
1	విద్యుత్ విడిభాగములు అనగా విడిభాగములు, ఎలక్ట్రికల్ సామాగ్రి సప్లయి చేయుటకు	రూ. 1000/-	2025-26 01-04-2025 టు 31-03-2026	రూ.500/-
2	గ్రామపంచాయతికి ప్రజారోగ్య ముగ్గు, బ్లీచింగ్, ఫినాయల్ వగైరా సప్లయి చేయుటకు	రూ. 1000/-	01-04-2025 టు 31-03-2026	రూ.500/-
3	స్టేషనరీ సామాగ్రి సప్లయి చేయుటకు	రూ. 500/-	01-04-2025 టు 31-03-2026	రూ.200/-
4	వాటర్ సప్లై సామగ్రి	రూ. 1000/-	01-04-2025 టు 31-03-2026	రూ.200/-
5	ఈ పంచాయతీకి అవసరమైన పారిశుద్ధ్య వాటర్ సప్లై సేవలు	రూ. 200/-	01-04-2025 టు 31-03-2026	రూ.100/-

పేమెంట్ ఈ పంచాయతీ కార్యదర్శి వారి ఆర్డర్ అనుసరించి ఆరోగ్యమైన మార్క్ గలవి సప్లై చేయగలరు. పేమెంట్స్, ఖర్చులు నిధుల లభ్యతను బట్టి చేయబడును.

సం/- **శెట్టిబత్తుల కుమార్‌రాజా,** సర్పంచ్ గ్రామపంచాయతీ, ఎ.అన్నవరం
సం/- **వాడ్రేవు చక్రవర్తి,** పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ, ఎ.అన్నవరం